18
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శుక్రవారం 21 మార్చి 2025 : పేజీలు 8



ఉమ్మడి జిల్లా అభివృద్ధికి..


# సహకరించండి

## సీఎం చంద్రబాబు నాయుడుతో జిల్లా ప్రజాప్రతినిధుల భేటీ

కడప బ్యూరో - మేజర్ న్యూస్

ఉమ్మడి కడప జిల్లాలోని ప్రధాన సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరారు. ఆమేరకు వినతిపత్రం సమర్పించారు. గురువారం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు ఆర్.శ్రీనివాస రెడ్డితో కలిసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి సి భూపేశ్ రెడ్డిలు సీఎంతో భేటీ అయ్యారు. కడప జిల్లా అభివృద్ధి పై చర్చించారు. వైఎస్ఆర్ జిల్లాగా ఉన్న పేరును వైఎస్ఆర్ కడప జిల్లా గా మార్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలోని ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి తెచ్చారు. వాటిని పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

మిగతా 2పేజీలో




# ఇంకెన్నాళ్లో!

## పింఛన్లు, రేషన్ కార్డుల కోసం వేలాది మంది ఎదురుచూపులు

- ఉగాది వస్తున్నా యంత్రాంగంలో కదలిక కరువు
- వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్షిణ్యంగా తొలగింపు
- కూటమి ప్రభుత్వం రాకతో చిగురించిన ఆశలు
- ముందడుగు వేయకపోవడంపై అసంతృప్తి
- సమాధానాలు చెప్పలేక తమ్ముళ్లలోనూ ఆవేదన

**కొత్త పింఛన్లు, రేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో అర్హులతోపాటు గత వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ దురుద్దేశంతో తొలగించబడిన పింఛన్ దారులు, రద్దు అయిన తెల్లరేషన్ కార్డుదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తమకు ఒక కార్డు ఇప్పించలేరా? పింఛన్ మంజూరు చేయించలేరా? అని గ్రామస్థాయిలో టీడీపీ నేతలను నిలదీస్తున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లినా వారు కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో తెలుగు తమ్ముళ్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.**

కడప బ్యూరో - మేజర్ న్యూస్

టీడీపీ గత ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చింది. అందులో పింఛన్ మొత్తం పెంపు ప్రధానమైనది. అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ పించను, తెల్లరేషన్ కార్డులు ఇచ్చే వాధ్యత తనదంటూ సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. మిగతా 2పేజీలో



### కొత్త కార్డుల కోసం..

**సంకాంత్రి పండుగ నాటికి కొత్త పెన్షన్‌లు, తెల్లరేషన్ కార్డులు ఇస్తామని కూటమి పెద్దలు గతంలో ప్రకటించారు. కానీ ఉగాది వస్తున్నా ఆ ఊసే కరువైంది. జిల్లాలో ప్రస్తుతం5,49,744 తెల్లరేషన్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కింద 36,608 కార్డులు కొనసాగుతున్నాయి. అనేక మంది కొత్త కార్డుల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. త్వరలో ప్రభుత్వం ఈ విషయంలో ముందడుగు వేయకుంటే అర్హులైన ప్రజలు పింఛన్లు, తెల్ల రేషన్ కార్డుల కోసం రోడ్డెక్కే అవకాశం లేకపోలేదు.**


# డిటిసిలో శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

## అత్యాధునిక ఈ-క్లాస్ రూమ్ ప్రారంభించిన ఎస్పీ అశోక్ కుమార్



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ జిల్లా పోలీస్ శాఖలోని సిబ్బంది జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డిటిసి) లో నిర్వహించే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని, దైనందిన విధి నిర్వహణలో మరింత ప్రభావవంతంగా నిర్వర్తించాలని ఎస్పీ ఇ.జి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం నగర శివార్లలోని డిటిసిలో అత్యాధునిక ఈ-క్లాస్ రూమ్‌ను ఎస్పి ప్రారంభించారు. పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ చేసిన ఈ-క్లాస్ రూమ్‌లో శిక్షణార్థులకు ఉపయోగ పడేలా అధునాతన ప్రొజెక్టర్, ఇతర పరికరాలు, వసతులతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాటాడుతూ ఉద్యోగ జీవితంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంటూ వివిధ అంశాలపై పట్టు సాధించా లని సూచించారు. ఆయా రంగాల్లో నిష్ణాతులైన ఫ్యాకల్టీ తో నిర్వహిం చే శిక్షణ విధి నిర్వహణలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శిక్షణలో భాగంగా భవిష్యత్తులో ఉపయుక్తంగా ఉండేలా రూపొందిం చిన మెటీరియల్‌ను అందచేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. వేసవి నేపథ్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ-క్లాస్ రూమ్ ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన డిటిసి డిఎస్పి అబ్దుల్ కరీంను ఎస్పీ ఇజి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శిక్షణా తరగతుల్లో భాగంగా పోలీస్ సిబ్బందికి భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్), భారతీయ న్యాయ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బి.ఎస్.ఏ) లపై సంబంధిత విష యం పరిజ్ఞానం ఉన్న నిపుణులు పోలీస్ సిబ్బందికి కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, డిటిసి డిఎస్పి అబ్దుల్ కరీం, ఏఆర్ డిఎస్పి కె.శ్రీనివాస రావు, డిటిసి ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు టి.రెడ్డెప్ప, దారెడ్డి భాస్కర్ రెడ్డి, రిమ్స్ పి.ఎస్ సి.ఐ సీతారామి రెడ్డి, డిటిసి ఆర్.ఐ శివరాముడు, డిటిఆర్.బి ఇన్స్పెక్టర్ మహమ్మద్ బాబా, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డి, మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రగతి బ్యాంకు ఆధ్వర్యంలో దొంగనోట్లపై అవగాహన



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో గురువారం గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం సూచనల మేరకు పులివెందుల మెయిన్ బ్రాంచ్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్లు కిషోర్ కుమార్ రెడ్డి, శశిధర్, తాత్కాలిక ఉద్యోగి మహేశ్వర్ గుప్తా లు ప్రజలకు 500 రూపాయల నోట్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 500 రూపాయలు నోటు తీసుకునేటప్పుడు ఏ విధంగా గుర్తించాలని ప్రజలకు వారు సూచించారు. అనుమానం వస్తే వెంటనే వారిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. 500 నోట్లు తీసుకునేటప్పుడు ఒకటికి రెండుసార్లు చూసుకొని తీసుకోవాలన్నారు. పట్టణంలో దొంగ నోట్లు ఎక్కువ గా చలామణి అవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, చెన్నారెడ్డి, బాల అశ్వర్థ రెడ్డి, హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## హుండీలు ద్వారా మఠం రూ.20.27లక్షల ఆదాయం



మద్విరాట్ శ్రీ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ప్రాంగణంలో గురువారం హుండీలను లెక్కించగా 20 లక్షల27 వేల 27 రూపాయలు, ఆదాయం వచ్చినట్లు మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు .అలాగే ఒక గ్రాము బంగారము,90 గ్రాములు వెండి ఉన్నట్లు తెలిపారు. ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ జనార్ధన్, పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి వీరంభట్లయ్య, శ్రీ దత్తాత్రేయ స్వామి,సమక్షంలో లెక్కించారు. కార్యక్రమంలో భక్తులు బ్యాంకు సిబ్బంది, చెన్నూరు సేవ సంస్థ భక్తులు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

గత వైసీపీ ప్రభుత్వ హాయంలో జరిగిన కుంభకోణాల వల్ల ప్రజలు తీవ్రంగా నష్ట పోయారని, జిల్లా అభివృద్ధి కూడా అడుగుకూడా ముందుకు వేయలేదని సీఎంకు చెప్పారు. జిల్లాకు అవసరమైన అత్యవసర నిధుల వివరాలను, మంజూరు చేయాల్సిన పనుల గురించి సీఎంకు వివరించారు. దీనిపై చంద్రబాబు సాను కూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిచ్ఛయంతో ఉందని సీఎం స్పష్టం చేశారు. అనంతరం మే నెలలో కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమ ఏర్పాట్లపై సీఎం ఆరా తీశారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి మహానాడును అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సహకరించాలని చంద్రబాబు సూచించారు.

## ఇంకెన్నాళ్లో!

(మొదటి పేజీ తరువాయి)

అధికారం చేపట్టగానే ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ. 4వేలకు పెంచి ప్రతినెలా ఒకటోతేదీనే ఇస్తున్నారు. అంతవరకూ ఈ ప్రభుత్వాన్ని అందరూ అభినందిస్తున్నారు. కానీ పెన్షన్ పొందలేని, తెల్లరేషన కార్డులు లేని అర్హులకు న్యాయం చేసే విషయంలో అడుగు ముందుకు పడలేదు. గత వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ వైషమ్యాలతో అర్హులైన వేలాది మంది పింఛన్లు రద్దు చేశారు. తెల్లరేషన్ కార్డులు తొలగించారు. వీటిని కోల్పోయిన వారిలో అత్యధికులు టీడీపీకి చెందిన కార్యకర్తలు, సానుభూతి పరులే ఎక్కువ. చివరకు అప్పటి అధికార వైసీపీలో అసమ్మతి నాయకులుగా ముద్రపడిన వారి అనుచరులకు కూడా నిర్దాక్షిణ్యంగా ఈ సౌకర్యాలను కట్ చేశారు. మరోవైపు బోగస్ పెన్షన్‌లు విచ్చలవిడిగా రాజ్యమేలాయి. ప్రధానంగా వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, కిడ్నీ సమస్య బాధితులకు ఇచ్చే పింఛన్లలో అనర్హులకు అందలం చేశారు. వీటిలో.. ఎక్కువ పెన్షన్ కిందిస్థాయిలోని వైసీపీ నాయకులు దోచుకున్నారు. దీనికి ఆరోపణలు రావడంతో వివిధ రకాల పింఛన్ల పై ఇటీవల ప్రభుత్వం చేస్తున్న విచారణలో భారీగా బోగస్ వెలుగు చూస్తున్నాయి. దీంతో గతనెల నుంచి కిడ్నీ వ్యాధిగ్రస్థుల్లో అనర్హులకు పింఛన్లను కలెక్టర్ నిలిపివేశారు. కానీ ఇతరత్రా దివ్యాంగుల పింఛన్ల విషయమై విచారణ పూర్తికాలేదు. ప్రస్తుతం కడప, ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రుల్లో దివ్యాంగుల పెన్షన్లు పొందుతున్న వారికి పున:పరిశీలన వైద్యపరీక్షలు సాగుతున్నాయి. ఇది పూర్తయింతే భారీగా బోగస్ వెలుగుచూసే అవకాశం వుంది. గ్రామ స్థాయిల్లో ఎక్కువ మంది వైసీపీ సానుభూతి పరులే ఈ బోగస్ పెన్షన్ పొందుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

ఇదే తరహా సమస్య తెల్లరేషన్ కార్డు దారుల్లోనూ ఉంది. టీడీపీకి చెందిన కార్యకర్తలు, సానుభూతిపరులే టార్గెట్‌గా తెల్లరంగు కార్డులను రద్దు చేశారు. అర్హులున్నా వారికి కార్డులు మంజూరు చేయలేదు. వాలంటీర్లు సిఫార్సు చేసిన వారికే రేషన్‌కార్డులు మంజూరు చేస్తూ వచ్చారు. దీంతో చాలా మంది అర్హులు కార్డులకు గత ఐదేళ్ళ దూరమయ్యారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు దూరమై ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**కొత్త కార్డుల కోసం..**

సంకాంత్రి పండుగ నాటికి కొత్త పెన్షన్‌లు, తెల్లరేషన్ కార్డులు ఇస్తామని కూటమి ప్రభుత్వ పెద్దలు గతంలోనే ప్రకటించారు. కానీ ఉగాది వస్తున్నా ఆ ఊసే లేదు. జిల్లాలో ప్రస్తుతం 5,49,744 తెల్లరేషన్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కింద 36,608 కార్డులు కొనసాగుతున్నాయి. నికార్సుగా విచారణ చేయిస్తే అందులో 20శాతం పైగా భోగస్ కార్డుదారులు వెలుగులోకి రావచ్చు. ఆమేరకు అర్హులకు న్యాయం చేసే అవకాశం ఉంటుంది. అనేక మంది కొత్తవాటి కోసం ఎదురు చూస్తున్నారు. బియ్యం, కందిపప్పు విషయం ఎలా ఉన్నా ఆరోగ్య సేవల కోసం వారంతా తెల్లరేషన్ కార్డులు కోరుతున్నారు. గ్రామ గ్రామానా స్థానిక టీడీపీ నాయకులను నిలదీస్తున్నారు. ఆ నాయకులు ఎమ్మెల్యే, ఇతర సీనియర్ నాయకుల వద్దకు వచ్చి ఈ రెండు విషయాలపై అసం తృప్తి వెళ్లగక్కుతున్నారు. త్వరలో ప్రభుత్వం ఈ విషయంలో ముందడుగు వేయ కుంటే అర్హులైన ప్రజలు పింఛన్లు, తెల్ల రేషన్ కార్డుల కోసం రోడ్డెక్కే అవకాశం లేకపోలేదు.

## నిరుద్యోగ యువత భవితకు భరోసా

### అత్యుత్తమ నైపుణ్యాభివృద్ధి శిక్షణ
### ఉపాధి ఉద్యోగ కల్పనకు నిహార్ కృషి







కడప మేజర్ న్యూస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నైపుణ్యాభివృద్ధి శిక్షణతోనే నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ముందుకు వెళుతున్నారు అందుకు అనుగుణంగా కడప నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో మెరుగైన శిక్షణతో యువత అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది దీన దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన డిడియు- జికెవై భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వం సీడాఫ్ సంయుక్తంగా ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది 4 నుండి5 నెలల వరకు ఇందులో యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుతారు ఉచిత శిక్షణ భోజన వసతులు శిక్షణ సామాగ్రి యూనిఫామ్ సర్టిఫికేషన్ ప్లేస్మెంట్ అన్ని నిహార్ ఎడ్యుకేషన్ లో అందిస్తారు దేశవ్యాప్తంగా వివిధ ప్రముఖ కంపెనీలో మంచి ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా ఈ శిక్షణ సంస్థ ముందుకు వెళుతోంది ఈ శిక్షణ సంస్థలో ఫీల్డ్ టెక్నీషియన్- కంప్యూటింగ్ పెరి పెరల్స్ యస్‌యస్‌సి ఉత్తీర్ణత 4నెలలు శిక్షణ ఇస్తారు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బేసిక్ ఇంటర్మీడియట్ విద్యార్హత 4నెలల శిక్షణ కాలం జూనియర్ సాఫ్ట్వేర్ వెబ్ డెవలపర్ ఇంటర్మీడియట్ 5నెలలు శిక్షణ బ్యూటీ తెరఫీ యస్ యస్ సి ఉత్తీర్ణతతో 4 నెల నెలలు శిక్షణ ఇస్తారు ఈ శిక్షణ కోరే నిరుద్యోగ యువత రేషన్ కార్డు ఆధార్ కార్డు విద్య సర్టిఫికెట్లు కమ్యూనిటీ సర్టిఫికెట్ బ్యాంకు పాస్ బుక్ 4 పాస్ పోర్టు సైజు ఫోటోలు అందించాల్సి ఉంటుంది ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉంటే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు, గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువత ఈ శిక్షణ అవకాశాలను ఉపయోగించుకోవాలంటే కడప నగరంలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ జిల్లా కోర్టు ఎదురుగా మారుతి నగర్, అలాగే స్మిత్ రోడ్డు నాగరాజు పేట కడప నందు శిక్షణ ఇస్తారు గ్రామీణ నిరుద్యోగ యువత ఈక్రింది 9063082227-9966448807 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు..

## సమగ్ర విద్య అభివృద్ధే లక్ష్యం

### పోషణ్ భీ పఢాయి భీ పై అవగాహన



రాజుపాళెం,మేజర్ న్యూస్: అంగన్ వాడికేంద్రాల్లోబాల్యం నుంచే చిన్నారుల విద్య అభివృద్ధి కోసం పోషణ్ భీ పఢాయి భీ పథకంపై అంగన్ వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు గురువారం మండల కేంద్రమైన రాజుపాళెంలోని మండల పరిషత్తు సభభవనంలో మండలంలోని ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి విజయేశ్వరి ఈ పథకంపై మొదటిరోజు శిక్షణ కార్యక్రమంలో సమగ్రంగా వివరించారు పిల్లల ఎదుగు దల అభివృద్ధికి తోడ్పడేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు ఆటపాటలు మంచి విద్యను అందించే లక్ష్యంగా అంగన్ వాడి కార్యకర్తలు కృషి చేయాలన్నారు ఆరు సంవత్సరాల పిల్లల విద్యా అభివృద్ధిలో ఎలా తీర్చిదిద్దాలి అనే అంశాలను తెలియజేశారు మిగతా రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో చిన్నారుల ఎదుగుదల పోషణ, లోప పోషణ పై వివరిస్తామన్నారు మూడో రోజు శిక్షణలో దివ్యాంగులైన పిల్లలను గుర్తించడం పెరుగుదల వారిమానసిక స్థితి గుర్తించడం వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో మండలములోని అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు




## వెబ్ సైట్ ద్వారా అభ్యంతరాలను తెలపాలి

కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) ఉమ్మడి వైయస్ఆర్ కడప జిల్లా యందలి ప్రదోపాధ్యాయ/ స్కూల్ అసిస్టెంట్ సెకండరీ గ్రేడ్ తత్సమాన ఉపాధ్యాయుల (టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఆధారంగా) సీనియారిటీ జాబితా, ప్రొసీడింగ్‌లు ప్రభుత్వం, జిల్లా కౌన్సిల్, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ యాజమాన్యాలు, సబ్జెక్టుల వారీగా జిల్లా విద్యా అధికారి వెబ్‌సైట్ %షష.ఝఝజూఝనవశీ.ఱఅ% ద్వారా అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించిన తర్వాత నోటీసు బోర్డుపై అతికించ బడుతుందని జిల్లా విద్యా శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సీనియారిటీ జాబితాపై ఏవైనా అభ్యంతరాలుంటే 26.03.2025 (బుధవారం) సాయంత్రం లోపు కడప జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంబంధిత అధికారిని సంప్రదించాలని సూచించారు

## అవగాహనతోనే గుండె పోటు మరణాలు తగ్గించవచ్చు

### కార్డియలాజీ డాక్టర్ శ్రావణ్ కుమార్



వేంపల్లె, మేజర్ న్యూస్ : ఆహరపు ఆలవాట్లు వలన చాలా మంది ఎక్కువగా గుండె పోటుతో మరణిస్తున్నారని దానికి తోడు అవగాహన లేకపోవడం కారణ మని కాబట్టి ప్రజలు గుండె పోటుపై అవగాహన పెంచుకొంటే మరణాలు తగ్గే అవకాశాలు మెండుగా ఉన్నట్లు కార్డియలాజీ డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ఎస్ఎఫ్ బాషా హాస్పిటల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ నొప్పి, గుండెపోటు రెండూ ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యానికి కారణం కావచ్చు, కానీ వాటి లక్షణాలు, తీవ్రత మరియు నొప్పి వచ్చే స్థలం వేరుగా ఉంటాయాని చెప్పారు. గుండెపోటులో నొప్పి తీవ్రంగా, నిరంతరంగా ఉండి, అది ఛాతీతో పాటు ఎడమ చేయి, మెడ, దవడ వైపుకూడా వ్యాపిస్తుందని చెప్పారు. గుండె పోటు నొప్పి వలన శ్వాస ఆడకపోవడం, ఒత్తిడి, బరువు, చెమటలు పట్టడం మరియు తల తిరగడం వంటి అదనపు లక్షణాలు కనిపిస్తాయాని చెప్పారు. గుండెపోటు వచ్చే సమయంలో ఛాతీలో నోప్పి ఉండవచ్చు, మంట ఉండవచ్చు అన్నారు. చాలా మంది గ్యాస్ ట్రబుల్ అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. గుండె నోప్పి వచ్చినట్లేతే మందుల షాపుకు వెళ్లి మందులు తెచ్చుకొని తినకుండా ఆసుపత్రికి వెళ్లి ఈసిజి తీయించుకోవాలని కోరారు. గుండె జబ్బులు నివారణ కొరకు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గుండె జబ్బులు చికిత్సలు కొరకు త్వరలోనే వేంపల్లెలో డాక్టర్ ఎస్ఎఫ్ బాషా సహకారంతో ఉచిత గుండెచిక్సిత శిబిరాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. కడప నగరంలో కొత్తగా వేదాంత హాస్పిటల్‌ను నూతనంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉండి గుండె సమస్యలన్న రోగులకు అందుబాటులో ఉంటానని చెప్పారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ కరీముల్లా పాల్గొన్నారు.



## ఆదరణ పథకంపై ఎంపీడీవో సమావేశం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్. బిసి వర్గానికి చెందిన కులవృత్తులు, చేతి వృత్తిదారులకు ఆదరణ పథకానికి ప్రభుత్వం అందించే సహకారాన్ని వినియోగించుకోవాలని పోరుమామిళ్ల ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయా కులవృత్తులు, చేతి వృత్తుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆదరణ పథకం లో భాగంగా అందించే సామాగ్రిపై సలహాలు సూచనలు తీసుకున్నారు. మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన నాయి బ్రాహ్మణ, రజకులు, వడ్డెరలు, మత్స్యకారులు, చేనేతలు, స్వర్ణకారులు, కమ్మరి, కుమ్మరి, మేదర, వడ్రంగి, కార్పెంటర్లు, బేల్దారులు, వాల్మీకి, బోయ, కల్లుగీత కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు తోపాటు అన్ని వర్గాల బీసీ నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఆయా వృత్తులకు అవసరమైన పరికరాలలో సంఘ నాయకులు వివరించారు. వీటన్నింటినీ ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందచేస్తామని ఎంపీడీవో తెలియజేశారు.

## దుగ్గన్నగారిపల్లెలో గ్రామసమాఖ్య ప్రత్యేక సమావేశం



వేముల మేజర్ న్యూస్: పంటల సాగులో ప్రకృతి వ్యవసాయం విధానం లో మహిళా రైతులకు పంటల సాగులో వాడే పలు రకాల విత్తన శుద్ధి, సీడ్ బాల్స్ తయారీ చేయు విధానము సీడ్ బాల్స్ విధానంలో విత్తనాలు మొలక ఎత్తడం శాతం పెంచవచ్చని పలు పంటల విత్తనాలు చీమలు, పక్షులు, జంతువులు తినకుండా రక్షిత విధానంగా మెక్కలు మొలక ఎత్తే శాతం పెరుగుదలకు ఉపయోగపడుతుందని ముఖ్య అతిథిగా హాజరైన వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు అన్నారు.స్థానిక దుగ్గన్న గారి పల్లె లో గ్రామసమాఖ్య ప్రత్యేక సమావేశంను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా రైతులు అవగహన పెంపొందించు కోవాలని బీజమృతం, బూడిద, నల్లటి మట్టి, స్వచ్ఛమైన నీరు వాడి సీడ్ బాల్స్ తయారు చేయవచ్చు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుంది. కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అధ్యక్షులు, గ్రామసమాఖ్య అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయం ఐసీఆర్ పీ, మహిళా రైతులు పాల్గొన్నారు.



## యర్రగుంట్ల మండల నూతన కార్యదర్శుల నూతన ఎన్నిక

యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలం పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్నిగురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంపీడీవో వెంకటరమణయ్య తెలిపారు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణయ్య ఈవోపీఆర్డి రహమ తుల్లయ్య నేతృత్వంలో ఎన్నిక జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎస్ బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి వలసపల్లె, ఉపాధ్యక్షులుగా ఏచందన్, డిజిటల్ అసిస్టెంట్ తిప్ప లూరు, జనరల్ సెక్రటరీగా కె.విభానుప్రశాంత్ పిఎస్ తుమ్మలపల్లి గౌరవ అధ్యక్షులుగా ఎంపీ శివశంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి పెదనపాడు, మహిళా అధ్యక్షురాలుగా ఎల్ మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ఇల్లూరు, కోశాధికారిగా వి నరేష్ డిజిటల్ అసిస్టెంట్, నిడిజివ్వి అదనపు సెక్రటరీలుగా జి నరేంద్ర, పంచాయతీ కార్యదర్శి సిరాజుపల్లె, కే సున్నపురాళ్లపల్లె పంచాయతీ కార్యదర్శి గౌరవ సలహాదారులుగా బి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నిడిజివ్వి, ఎం జాఫర్ వల్లి పంచాయతీ కార్యదర్శి పోట్ల దుర్తి ఎంపికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను ఎంపీడీవో వెంకటరమణయ్య ఈఓపిఆర్డి రహమతుల్లయ్య అభినందించారు.

## డివిజన్ పరిధిలోని ప్రైవేటు ఇన్పుట్ డీలర్స్ సమీక్ష సమావేశం



బద్వేల్ మేజర్ న్యూస్. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం నందు గురువారం డివిజన్ పరిధిలోని ప్రైవేటు ఇన్పుట్ డీలర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. నాగరాజ మరియు మండల వ్యవసాయ అధికారి గోపవరం జి రామకృష్ణయ్య వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. షాపుకు సంబంధించిన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు, ఎం. నాగరాజ మరియు మండల వ్యవసాయ అధికారి గోపవరం జిరామకృష్ణయ్య మాట్లాడుతూ రికార్డు నిర్వహణ సక్రమంగా ఉండాలని రైతులు కొన్న మొత్తానికి తప్పనిసరిగా సంతకం తో కూడిన రసీదులు ఇవ్వాలని ,నాణ్యమైన ఉత్పాదకాలు మాత్రమే అమ్మాలని సూచించారు. ఎరువుల అమ్మకములో రైతుల బయోమేట్రిక్ సేకరించాలని రైతు పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్ పొజిషన్ రిపోర్ట్స్ వ్యవసాయ కార్యాలయానికి సమర్పించాల్సిందిగా సూచించడమైనది. అదే విధంగా వ్యవసాయ అధికారులు తనిఖీ నిమిత్తం వచ్చినప్పుడు అన్ని రికార్డులు అందుబాటులో ఉంచాలి. ధరలు పట్టిక స్టాక్ నిల్వలు రైతులకు కనపడే విధంగా పట్టికలో ప్రదర్శించాలి .ఎరువులు బస్తాలు ఎప్పటికప్పుడు తూకం వేసుకుంటూ నిర్దేశిత కేజీలు ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలి. ఎరువులు వచ్చిన వెంటనే తగు సమాచారం పంపించాలి. ఈ-పాస్ మిషన్ సక్రమంగా పనిచేస్తున్నది లేనిది చూసుకుంటూ పనిచేయని పరిస్థితులలో వెంటనే మెసేజ్ రూపంలో మండల వ్యవసాయ అధికారికి సహాయ వ్యవసాయ సించాలకుల వారికి తెలియజేయవలెను .ఎట్టి పరిస్థితుల్లోనూ గరిష్ట అమ్మకం ధరకు మించి అమ్మ రాదు .పురుగు మందులు, విత్తనాలు కొన్న ప్రతి రైతుకి రసీదులు ఇవ్వాలి ,స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలి. లైసెన్స్ గడువు చెక్ చేసుకోవాలి.లైసెన్సు, ప్రిన్సిపల్ సర్టిఫికేట్, వే బిల్లులు,బిల్ బుక్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ విచారణ సమయంలో తనిఖీ అధికారులకు సమర్పించవలెను. తదుపరి ఖరీఫ్,2025 సంవత్సరానికి అవసరమగు విత్తనాలను ,ఎరువులు అందుబాటులో ఉంచాలి. విత్తన బ్యాచ్ వారీగా నమోదు చేసుకున్నవ లెను .నిషేధిత పురుగు మందులు కలుపు మందులను ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదు. ఎక్స్పైరీ మందులను అమ్మ రాదు .ఎక్స్పైరీ మందులు ఏవైనా ఉన్నచో సపరేట్ రిజిస్టర్ మైంటైన్ చేయాలి. చట్ట పరమైన వ్యాపారం నిర్వహించాలి. లేనిచో చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ ఎరువుల ప్రైవేట్ దుకాణదారులు పాల్గొన్నారు.

## పబ్లిక్ నోటీసు

మా కక్షిదారులైన కొండా రామసుబ్బా రెడ్డి (తండ్రి పేరు: స్వర్గీయ చెన్నారెడ్డి, చిరునామా: బి.కోడూరు గ్రామం, బి.కోడూరు మండలం, కడప జిల్లా) ఇచ్చిన సూచనలు పొంది, యావన్మందికీ ఇందుమూలంగా తెలియజేయునదేమనగా: మా కక్షిదారు తండ్రి యొక్క తండ్రి (తాత) గారు అయిన కొండా చిన్న చెన్నయ్య గారు **1920** జూలై **6**న, దిగువ షెడ్యూలు-**1**లో పేర్కొన్న య **0-60** సెంట్ల భూమిని తన అన్నయ్య కూతురు తిమ్మారెడ్డి దుగ్గమ్మ భర్త పిచ్చిరెడ్డి గారికి పసుపు కుంకుమ కింద గిఫ్ట్ డీడ్ (పత్రం నెం.**1055/1920**, బద్వేలు సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం) ద్వారా బహూకరించి, స్వాధీనపరచినారు. తదనంతరం సదరు తిమ్మారెడ్డి దుగ్గమ్మ గారు తన కుమార్తె వెంకట సుబ్బమ్మ గారిని, సదరు కొండా చిన్నచెన్నయ్య గారి కుమారుడు/తనకు వరుసకు తమ్ముడు అయిన, మా కక్షిదారుడు యొక్క తండ్రిగారైన కొండా చెన్నారెడ్డి గారికి ఇచ్చి మేనరికం వివాహము చేసి, పైన పేర్కొన్న ఆస్తిని తన కుమార్తెకు పసుపు-కుంకుమ బహుమతిగా, సుమారు డెబ్బై సంవత్సరాల క్రితమే స్వాధీనపరచినారు.

సదరు వెంకట సుబ్బమ్మ మరియు కొండా చెన్నారెడ్డిల ఏకైక కుమారుడైన మా కక్షిదారుడు, తన తల్లిదండ్రుల మరణానంతరం, వారి కోరిక మేరకు షెడ్యూలు-**1**భూమిని, సంపూర్ణముగా స్వాధీనపరచుకుని తన వ్యవసాయ పనుల కోసం వినియోగించేవారు.అంతేగాక, మా కక్షిదారుడు, షెడ్యూలు-**2** భూమిని కొండా రామిరెడ్డి, కొండా నారపురెడ్డి గార్ల సంతానంతో కలిసి సమిష్టి యాజమాన్య హక్కులతో అనుభవంలో ఉన్నారు. తదనంతరం మా కక్షిదారుడి యొక్క పెదనాన్న కొండా రామిరెడ్డి మరియు మా కక్షిదారుడి యొక్క చిన్నాన్న కొండా నారపురెడ్డి గార్ల కుటుంబాల్లో కొందరు దురుద్దేశపూర్వకంగా షెడ్యూలు-**1**ఆస్తిని కుటుంబ ఉమ్మడి ఆస్తిగా రెవిన్యూ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి, రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లు లేక తమ దగ్గరి బంధువుల పేర్లను నమోదు చేయించుకున్నారు.

ప్రస్తుతం, ఈ షెడ్యూలు-**1** భూమిలో భాగంగా, భూరికార్డుల్లో తప్పుడు నమోదు జరిగి, కొండా నారపురెడ్డి గారి కోడలు కొండా దుగ్గమ్మ గారి పేరుతో **0-13** సెంట్లు, కొండా దుగ్గమ్మ తమ్ముని బావమరిది కొండా వెంకట కృష్ణారెడ్డి గారి పేరుతో **0-10** సెంట్లు, కొండా దుగ్గమ్మ తమ్ముడు బసిరెడ్డి దుగ్గిరెడ్డి అలియాస్ కుక్కల్ రెడ్డి దుగ్గిరెడ్డి గారి పేరుతో **0-12** సెంట్లు, కొండా రామిరెడ్డి గారి కుమారుడు కొండా తిరుపాల్‌రెడ్డి గారి పేరుతో **0-12** సెంట్లు నమోదు చేయబడ్డాయి, ఈ నమోదులు వాస్తవస్థితికి విరుద్ధంగా ఉండి, భూ యజమాన్య హక్కులపై తప్పుడు హక్కులను కల్పించాయి.

ఇటీవల బసిరెడ్డి చెన్నారెడ్డి గారి కుమారుడు బసిరెడ్డి దుగ్గిరెడ్డి, బసిరెడ్డి దుగ్గిరెడ్డి గారి భార్య బసిరెడ్డి అరుణ, మరియు బసిరెడ్డి నారాయణరెడ్డి గారి కుమారుడు బసిరెడ్డి దుగ్గిరెడ్డి అను వ్యక్తులు దురుద్దేశపూర్వకంగా కొండా తిరుపాల్ రెడ్డి గారితో ములాఖత్ అయ్యి ప్రభుత్వ అధికారులకు తప్పుడు పత్రాలు సమర్పించి, **2025** వ సంవత్సరం మార్చ్ నెల మొదటివారంలో రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు నెం. **816, 817** మరియు **819** ల ద్వారా, షెడ్యూలు-**1** భూమిలో అంతర్భాగమైన మొత్తము య **0-12** సెంట్ల భూమిని, కడప జిల్లా బద్వేల్ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో, తమ పేరిట రిజిస్టర్ చేయించుకున్నారు. కానీ షెడ్యూలు-**1** భూమిపై నాకక్షిదారుడు మాత్రమే సంపూర్ణ యాజమాన్య మరియు అనుభవ హక్కులు కలిగియున్నారు.

అంతేగాక కొండా వెంకట శివారెడ్డి గారి కుమారుడు సుజన్ కుమార్ రెడ్డి కూడా దురుద్దేశపూర్వకంగా కొండా తిరుపాల్ రెడ్డి గారితో ములాఖత్ అయ్యి ప్రభుత్వ అధికారులకు తప్పుడు పత్రాలు సమర్పించి, **2025** వ సంవత్సరం మార్చ్ నెల **6**వ తేదీన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **818** ద్వారా, షెడ్యూలు-**2** భూమిలో అంతర్భాగమైన సర్వే నెం. **592/2** లో య **0-05** సెంట్ల భూమిని, కడప జిల్లా బద్వేల్ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో, తమ పేరిట రిజిస్టర్ చేయించుకున్నారు. కానీ షెడ్యూలు-**2** భూమిపై, నా కక్షిదారుడికి కూడా కొండా తిరుపాల్ రెడ్డి గారితో కలిపి అవిభాజ్య యాజమాన్య మరియు అనుభవ హక్కులు కలవు.

ఇట్టి తప్పుడు,మోసపూరిత రికార్డులకు, లావాదేవీలకు ప్రభావితులై ఎవ్వరూ దిగువ తెలిపిన షెడ్యూలు-**1** భూమిలో ఎటువంటి భాగము పైనైనా, మా కక్షిదారుడు కొండా రామసుబ్బారెడ్డి మినహా ఇతరులతో, ఏ విధమైన లావాదేవీలు జరపరాదనియు, అట్లే షెడ్యూలు-**2** భూమిలో ఎటువంటి భాగము పైనైనా, మా కక్షిదారుడు కొండా రామసుబ్బారెడ్డిని మినహాయించి, ఏ విధమైన లావాదేవీలు జరపరాదనియు, అట్లు జరిపినచో, అట్టిలావాదేవీలు ఏవీ చట్టరీత్యా చెల్లనేరవని, మా కక్షిదారుడుకు అట్టి లావాదేవీల పట్ల ఎటువంటి బాధ్యత లేదనియు, మరియు అట్టి లావాదేవీలు ఏవైనా జరిపినవారు, అన్ని విషయాలు తెలిసే ఉద్దేశపూర్వకముగా వారితో లాలూచీ పడి లావాదేవీలు జరుపుతున్నారని భావించి, అట్టి లావాదేవీలు జరిపిన ఇరుపక్షాలపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

**షెడ్యూలు-1:** కడప జిల్లా, బి.కోడూరు మండలం, కోడూరు గ్రామం, సర్వే నెంబర్ **597/2** లో ఉన్న య **0-60** సెంట్ల భూమి

**షెడ్యూలు-2:** కడప జిల్లా, బి.కోడూరు మండలం, కోడూరు గ్రామం, సర్వే నెంబర్ **592/1, 592/2, 592/4** లలో వరుసగా య **0-09** సెంట్లు, య **0-38** సెంట్లు, య **0-25** సెంట్లు.

తూపిలి రవీంద్ర బాబు, న్యాయవాది, డోర్ నం. **40-9/4-27**, ప్లాట్ నం. **32**, కె.ఎం. రావు వీధి, మునిసిపల్ ఉద్యోగుల కాలనీ, విజయవాడ - **520010**. ఈమెయిల్: thelegababu@gmail.com, ఫోన్ నంబర్: **94907 12065**

# ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం సద్వినియోగం చేసుకోండి..!

## రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో గల రిక్షా కాలనీ మరియు సుందరయ్య కాలనీ లో అనధికార ఆక్రమణ స్థలలోని ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం హలో భాగంగా బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్ గారు మరియు మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి వారు మాట్లాడుతూ అనధికార ఆక్రమణ స్థలలోని ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం, 2025 ద్వారా రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు.

**క్రమబద్ధీకరణకు అర్హతలు:**


తేది: 15.10.2019 తేది నాటికి అనధికార ఆక్రమణ స్థలంలో నివాస గృహం నిర్మించి నివసిస్తూ ఉండాలి. కుటుంబంలోని మహిళా సభ్యురాలు మాత్రమే

**క్రమబద్ధీకరణకు అర్హులు**

లబ్ధిదారుని కుటుంబం లేదా కుటుంబంలోని ఏ సభ్యుడైనా రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ మునుపటి ఏ గృహ నిర్మాణ పథకంలోనూ కవర్ చేయబడి ఉండకూడదు. లబ్ధిదారుని కుటుంబానికి లేదా కుటుంబంలోని ఏ సభ్యునికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడా సొంత ఇల్లు/ఇంటి స్థలం ఉండకూడదు (ఈ పథకం కింద కేటాయింపు ఉత్తర్వుల కోసం ఆమె కోరుతున్న ఇల్లు కాకుండా) ఈ పథకం కింద ఎవరైనా వారి కేటాయింపు ఉత్తర్వులను పొందినట్లయితే, అటువంటి లబ్ధిదారులు తమకు కేటాయించిన నివాస యూనిట్‌ను విక్రయించినప్పటికీ, ఇంటి స్థలం కేటాయింపుకు అర్హులు కారు. 300 చదరపు గజాలు పై బడిన నివాస గృహాలకు బేసిక్ వేల్యూ మరియు రిజిస్ట్రేషన్ వేల్యూ లో తగు నిష్పత్తి ప్రకారం చార్జీలు చెల్లించవలెను. కావలసిన పత్రాలులి ఆధార్ కార్డు రేషన్ కార్డు ఇప్పటి ఇంటి పన్ను రశీదుకరెంట్ బిల్ మొదలగు డాక్యుమెంట్ లతో మీ సచివాలయం నందు సంప్రదించవలెనుఅన్నారు. క్రమబద్ధీకరణ అనంతరం ప్రయోజనాలు 300 చదరపు గజాలకు వరకు బిపిఎల్/ఎపిఎల్ కుటుంబాలకు చెందిన అర్హత కలిగిన వారందరికీ (పట్టా జారీ చేసిన తేదీ నుండి 2 సంవత్సరాలు పూర్తయిన తర్వాత పరాయీకరణ హక్కులతో) డి-పట్టాతో పాటు కన్వేయన్స్ డీడ్ ఉచితంగా ఇవ్వబడుతుంది. ఇంటి పై పూర్తి హక్కులు కలుగును. ఇంటి పన్నులలో నుండి పేరు మార్పు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, మునిసిపల్ అధికారులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలచెంతకు మొబైల్ ఆధార్

## ఎంపీడీవో రఘురాం



వల్లూరు మేజర్ న్యూస్ గ్రామాల్లో ప్రజల వద్దకే మొబైల్ ఆధార్ సేవలను అందిస్తున్నట్లు వల్లూరు మండల పరిషత్ అధికారి రఘు రాం తెలిపారు, ఈ అవకాశాన్ని ఆయా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఆయా గ్రామ సచివాలయాల కేంద్రాల వద్ద ఆధార్ నమోదు చేయడం జరుగుతుందన్నారు ఇందుకోసం డిజిటల్ అసిస్టెంట్ ను అప్లికేషన్ నమోదు వెరిఫికేషన్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు అలాగే సంబంధిత వెల్ఫేరు,మహిళా పోలీసు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆధార్ నమోదు చేసుకున్న వారికి సహాయకులుగా ఉంటారన్నారు మండల కేంద్రమైన వల్లూరులో 20 తేది వరకు తప్పెట్ల గ్రామంలో 21,22 తేదీలు దుగ్గాయిపల్లెలో 25,26 లేబాకలో 27,28 వ తేదీల్లో మొబైల్ ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తామన్నారు, ఈ ఆధార్ కేంద్రాల ద్వారా0-6 ఏళ్ల లోపు అంగన్ వాడి కేంద్రాల పిల్లలు ప్రైమరీ హై స్కూలు కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ ఆధార్ లేనివారికి కొత్త ఆధార్ నమోదు ఆధార్ కు సంబంధించిన చిరునామా ఫోటో మార్పు ఫోన్ నెంబర్ లింకు వేలిముద్రలు అప్డేట్ చేయటం వంటి పనులు చేయడం జరుగుతుందన్నారు

# సబ్సిడీ కింద వ్యవసాయ యాంత్రీకరణకు నగదు చెల్లించిన రైతులు అందజేస్తాం

## వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు



బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్. బద్వేలు మండలం తిరువెంగళ పురం గ్రామం యతిరాజు పల్లెకు చెందిన ఇద్దరు రైతు సోదరులు పవర్ స్ప్రేయర్ బ్యాటరీ స్ప్రేయర్ ఇతర వ్యవసాయ పని ముట్లు నిమిత్తం వ్యవసాయ యాంత్రీకరణ సబ్- మిషన్ ఆన్ అగ్రికల్చర్ మిషనరీ కింద 50% సబ్సిడీపై పంపిణీ చేస్తున్న వ్యవసాయ పనిముట్లు సస్యరక్షణ పరికరాలు ట్రాక్టర్ ఆధార వ్యవసాయ పనిముట్లు 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతో %శీ%ది. ఇందులో భాగంగా రైతు చెల్లించాల్సిన మొత్తాన్ని యతి రాజుపల్లె కు చెందిన ఇద్దరు రైతులు ఈ కార్యాలయంలో ఫోన్ పే ద్వారా సదరు కంపెనీ కు చెల్లింపు చేయడం జరిగింది. ఈ మొత్తాలను సదరు కంపెనీలకు ఆగ్రోస్ ద్వారా పంపిం చడం జరుగుతుంది .వారికి త్వరలోనే వారు కట్టిన సస్య రక్షణ పరికరాలు ను పంపిణీ చేయడం జరుగుతుంది. రైతులు నాణ్యత పూర్తిగా చెక్ చేసుకున్న తర్వాత ధ్రువీకరించాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి 50% సబ్సిడీతో పంపిణీ చేస్తున్న వ్యవసాయ పనిముట్లు వాటర్ క్యారీయంగ్ పైప్స్ కి అవసరమైన రైతులు తక్షణం రైతు సేవా కేంద్రంలో సంప్రదించి వారి పేరు నమోదు చేసుకుని త్వరితగతిన రైతు చెల్లించాల్సిన మొత్తాన్ని కూడా చెల్లించి ఈ పథకాన్ని సద్విని యోగంచేసుకోవాల్సిందిగా మనవి చేయడం జరిగింది. పూర్తి వివరాలకు మండల వ్యవసాయ అధికారినీ గానీ, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ను గాని సంప్రదించ గలరు.

# తాగునీటి కొత్త పైపులు ఏర్పాటు



వేంపల్లె మేజర్ న్యూస్: వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తడంతో స్థానిక పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గురువారం ప్రియాతోట పరిధిలో నీటి సరఫరా కొత్త పైపులను టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ విషయాన్ని తమ నేత బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే తాగునీటి సమస్య శాస్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం




వేంపల్లె,మేజర్ న్యూస్ : అంగన్‌వాడీ కేంద్రాలను పౌష్టికాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా విద్య అందించే కేంద్రాలుగా కూడ మార్చే లక్ష్యంగా అంగన్వాడీ కార్యకర్తలు పని చేయాలని సూపర్ వైజర్ స్వర్ణలత పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలోని ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ, పడాయి భీ అనే కార్యక్రమంలో భాగంగా వేంపల్లె ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, హసీనా ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉర్దూ జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్ ప్రారభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి ప్రతిరోజూ కనీసం రెండు గంటల పాటు నాణ్యత గల ప్రీ-స్కూల్ బోధన అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈసిసిఈ కార్యక్రమం కొత్త విద్యా విధానం యొక్క సూత్రాలకు అనుగుణంగా, మాతృభాషలో విద్యకు ప్రాధాన్యత ఇస్తుం దని చెప్పారు. భారత దేశంలో గ్రామీణ పిల్లల సంరక్షణ కేంద్రం అంగన్వాడీ కేంద్రాలు అన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, బాల్య విద్యను అందించడంలో అంగన్‌వాడీలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. మూడు రోజుల పాటు శిక్షణలో నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ కేంద్రాల్లో ప్రదర్శించాలని కోరారు. అనంతరం హెచ్‌ఎం ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు తమ సామర్థ్యాన్ని పెంచుకొని విధుల్లో నైపుణ్యం ప్రదర్శించాలని కోరారు. పిల్లలకు ఇవ్వాల్సిన ఆహారం, తల్లి పాలు నుండి లోప పోషణ గురి కాకుండా పిల్లలకు సంరక్షించడంపై అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరికి పూర్వ ప్రాథమిక విద్యను నాణ్యమైన ప్రమాణాలతో అభ్యసనాలను నేర్పాలని సూచించారు. ప్రీ స్కూల్ కార్యక్రమాల ద్వారా నాణ్యమైన విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని కోరారు. పిల్లలందరికీ పూర్వ ప్రాథమిక విద్య నాణ్యమైన ప్రమాణాలతో బోధించాలని, వారి వయసుకు తగ్గట్టు దృఢం గా ఉంచేందుకు వీలైన ఆటలను నేర్పించాలని కోరారు. పిల్లల సామర్థ్యాన్ని పెంపోదించుకోవడానికి శిక్షణ దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నాగరత్న, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుమ్మరాంపల్లెలోని ఇంటిలో చోరీ

## - బంగారం, వెండి ఆభరణాలు చోరీ - బాధితుడు ఫిర్యాదు మేరకు క్లూస్ టీం తనిఖీలు



వేంపల్లె మేజర్ న్యూస్: వేంపల్లి మండలం కుమ్మారాం పల్లె గ్రామ సమీపంలో ఉన్న శ్రీకృష్ణ ఆలయం పక్కన ఇంటిలో చోరీ జరిగింది. మాజీ సర్పంచ్ రామాంజనేయరెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇంటిలో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రూ7.50 లక్షల విలువచేసే బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. అందులో 65 గ్రాముల బంగారం,1.5 ల వెండి ఆభరణాలు తీసుకెళ్లినట్లు తెలిసింది . గురువారం బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్లూస్ టీం తనిఖీలు నిర్వహించారు. ఇంట్లో నీ పలు రకాల వస్తువులపై ఉన్న వేలిముద్రలను క్లూస్ టీం అధికారులు సేకరించారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. కుమ్మరామ్ పల్లె గ్రామ సమీపంలో నివాసం ఉండగా... వేంపల్లి పులివెందుల రోడ్డులో మధుసూదన్ రెడ్డి, సతీమణి మౌనిక దంపతులు బట్టల దుకాణం నిర్వహిస్తు న్నారు. వీరు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు వేంపల్లి కు వచ్చి వ్యాపారం చేసుకొని సాయంత్రం 8 గంటలకు నివాసముంటున్న స్థలానికి వెళుతుంటారు. అంతేకాకుండా పిల్లలను కూడా వేంపల్లిలోనే చదివించుకుంటున్నారు. రోజు మాధురే ఉదయం 8 గంటలకు వేంపల్లి కు వచ్చారు. సాయంత్రం ఇంటికి వెళ్లేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి పోయి చూడగా బీరువా ను పగలగొట్టి బట్టలను చిందర వందరగా వేసినట్లు తెలిపారు. గుర్తుతెలియని



వ్యక్తులు చోరీ చేసి ప్రధాన తలుపు ను పగలగొట్టి ఇంటి వెనకవైపు నుండి పారిపోయినట్లు బాధితుడు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు వేంపల్లి సీఐ సురేష్ రెడ్డి తెలిపారు.

# జమ్మలమడుగులో దోమల అభివృద్ధి కేంద్రాలు ఇవే

### పట్టణంలో ఎక్కడ చూసినా దోమలు బాబోయ్ దోమలు .. ఇండ్ల నివాసాల మధ్యలో కలుషిత నీటి నిల్వతో ఇక్కట్లు

### పట్టణంలో దోమల స్వైర విహారంతో జ్వరాల బారిన ప్రజలు





జమ్మలమడుగు మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోనీ నేతాజీ నగర్ కాలనీ, ఎత్తపువారి కాలనీ, సొసైటీ కాలనీలో ఇండ్ల నివాసాల మధ్యలో ఖాళీ ప్రదేశాల్లో కలుషిత నీరు నిల్వ ఉంది. ఈ కలుషిత నీటి నిల్వపై ప్రమాద కరమైన డెంగ్యూ, మలేరియా దోమలు అధికంగా వృద్ధీ చెందాయి. దీనివల్ల పట్టణంలో అధిక సంఖ్యలో డెంగ్యూ, మలేరియా తదితర జ్వరాల పాలై ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. చాలా రోజుల నుంచి మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణ చర్యలు ఏమాత్రం చేయకుండా, ఫాగింగ్ చర్యలు చేపట్టకుండా ఉన్నారు. పట్టణంలో ఎక్కడా దోమలు అభివృద్ధి చెందకుండా నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇండ్ల నివాసాల మధ్యలో నిల్వ ఉన్న కలుషిత నీటిని కాలువల్లో పంపింగ్ దోమలు అభివృద్ధిచెందకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని మున్సిపాలిటీలోని ప్రజలు కోరుతున్నారు.

## డ్రైనేజీ కాలువను పరిశీలించిన కమిషనర్



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ గురువారం రోజు ఉదయం మునిసిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మహబూబ్‌నగర్, శ్రీకృష్ణదేవ రాయ నగర్ నందు మార్నింగ్ చేయడం జరిగింది. అందులో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఆర్టీసీ బస్టాండ్ బ్యాక్ సైడ్ శ్రీకృష్ణదేవరాయ మహ బూబ్ నగర్, నందు అధికారులతో పర్యవేక్షించి డ్రైనేజీ కాలువను పరిశీలించి డ్రైనేజీ మరియు వాటర్ లేని చోట తక్షణమే పునరుద్ధించాలని ప్రజలకు ఇటువంటి అసౌకర్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్‌తో పాటు మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, 13 వార్డ్ కౌన్సిలర్ హస్సన్, 17 వార్డ్ కౌన్సిలర్ సత్యం, మరియు మునిసిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ్ భీ పడాయి భీ, అంశంపై అవగాహన కార్యక్రమం



కమలాపురం మేజర్ న్యూస్ చిన్నారులకు అంగన్వాడీలు పునాది రాయి ఇలాంటి వారని ఐసిడిఎస్ సూపర్వైజర్లు,రాసమ్మ పార్వతి, వెంకటసుబ్బమ్మ విజయలక్ష్మి, అన్నారు. గురువారము స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం, వెలుగు కార్యాలయంలో కమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్లకు పోషణ భీ, పడాయి బీ, అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగముగా ఆదర్శీల. నవ చైతన్యం, పోషణ తదితర అంశాలపై శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల ప్రధమ బాధ్యత తల్లుల దే అని అన్నారు. తర్వాత బాధ్యత అంగన్వాడిలదేనన్నారు. చిన్నారులు అంగన్వాడి సెంటర్లకు వచ్చే సమయానికి వారి మెదడు కేవలం ఒక ముద్దలా ఉంటుందన్నారు. ఆ ముద్దను మనము శిల్పి రాయిని శిల్పంలా ఎలా మారుస్తాడో అలా మనము కూడా చిన్నారుల మెదడులో తెలివితేటలు కల్పించాలన్నారు. వస్తువుల పేర్లు, ఆకారాలు, మనుషులు, తదితర వాటిపై అవగాహన కల్పించి చిన్నారులలో ఆసక్తి రే కె త్తిచాలన్నారు. అలాగే నవ చైతన్యం (0-6) ద్వారా చిన్నారులలో జరిగే మార్పులను మనము నిశితముగా పరిశీలించి నమోదు చేయాలన్నారు. ఎత్తు బరువు, చిన్నారులలో పెరుగుతున్న తెలివితేటల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు భారతి విజయ కుమారి, లక్ష్మీదేవి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం


### హర్షం వ్యక్తం చేసిన జనసేన సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్



వేంపల్లె మేజర్ న్యూస్ : యునైటెడ్ కింగ్డమ్ పార్లమెంటు అందించిన జీవిత సాఫల్య పురస్కారం పద్మవి భూషణ్ బిరుదాంకితులు చిరంజీవి అన్నయ్య కు మరింత కీర్తి ప్రతిష్టలు పెంచిందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో చిరంజీవికి శు భాకాంక్షలు తెలిపారు. సాధారణ మధ్య తరగతి ఎక్సైజ్ కానిస్టేబుల్ కొడుకుగా సామాన్య జీవితం మొదలు పెట్టి స్వశక్తి, స్వయంకృషి తో కలమ్మ తల్లి దీవెనలతో తెలుగు సినిమా రంగంలో మెగాస్టార్ గా ఎదిగి నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను అలరించారని అన్నారు. ఉత్తమ నటుడుగా 9 ఫిలిం ఫేర్ అవార్డులు 3 నంది అవార్డులు అందుకుని నటనకు పర్యాయ పదంగా నిలిచారని కొనియాడారు. తన సేవా భావంతో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించడం ద్వారా ఆపదలో ఉన్నవారికి,రక్త దానం, నేత్ర దానం అందిస్తూ కోట్లాది మంది అభిమానులను సమాజ సేవకులు గా చేసిన స్ఫూర్తి ప్రదాత మెగా స్టార్ చిరంజీవి అని పేర్కొన్నారు. తాను ఎదగడమే కాకుండా,తన కుటుంబంతో పాటు ఎంతో మందికి ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహాయం, సహకారా లు అందించారని చెప్పారు. మెగా బ్రదర్స్ ఆలోచనా విధానమే తమకు స్ఫూర్తి దాయకమని దాసరి రవిశంకర్ తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు

## షిరిడి సాయినాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు

### అన్నదాన కార్యక్రమం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆదరణబిబి3 పథకం అవగాహన కార్యక్రమం : ఎంపిడీఓ

కలసపాడు మేజర్ న్యూస్ మండలంలోని బీసీ కులాలకు చెందిన కుల వృత్తులు మరియు చేతివృత్తులకు చెందిన కుల సంఘ నాయకులకు ఆధునిక పనిముట్ల కొరకు ఈనెల 21ద తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మండల పరిషత్ సభా భవనము నందు జరుగు అవగాహన కార్యక్రమంలో పాల్గొన వలసినదిగా మండల అభివృద్ధి అధికారి మహబూబ్ బీ తెలిపారు. అలాగే సంఘ నాయకులు తమ తమ పరిధిలోని కులవృత్తుల, చేతి వృత్తుల వారికి ఈ ఆదరణ బి3, పథకం గురించి తెలియజేసి వారిని కూడా సమావేశంలో పాల్గొనే విధంగా చూడాలని ఆయన కోరారు. ముఖ్యంగా రజక, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, చేనేత, కుమ్మరి, వడ్రంగి, వాల్మీకి, కృష్ణ బలిజ, బోయ స్వర్ణకారులు, మత్స్యకార , పూసల, సగర, ఉప్పర, కరెంటు పని చేయువారు, ప్లంబింగ్ పనిచేయు మొదలగువారు సమావేశంలో హాజరుకావాలని ఎంపీడీవో మహబూబ్ బీ కోరడమైనది...

## ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో మహబూబ్ బాషాకు కాంస్యం

### అభినందించిన డిజిపి హరీష్ కుమార్ గుప్తా







పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కడప జిల్లా పోరుమామిళ్ళకు చెందిన మహబూబ్ బాష చిన్నప్పటి నుంచి మాస్టర్ నాయబ్ రసూల్ వద్ద టైక్వాండో నేర్చుకుని స్పోర్ట్స్ కోటాలో పోలీస్ ఉద్యోగం సాధించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ టీం లో తైక్వాండో కోచ్ గా ఉంటూ, ఈ నెల 2 వ తేది నుండి 6 వ తేది వరకు పంజాబ్ రాష్ట్రం లోని జలంధర్ లో జరిగిన మొదటి ఆల్ ఇండియా పోలీసు ఫెన్సింగ్ చాంపియన్ షిప్ నందు పాల్గొన్న షేక్ మహబూబ్ బాషా కాంస్య పతకం సాధించడం జరిగింది. ఆల్ ఇండియా పోలీసు గేమ్స్ లో మహబూబ్ భాష కు పతకం రావడం మన రాష్ట్రానికి , పోలీసు శాఖకు గర్వకారణం అని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్త అభినందించడం జరిగింది. మహబూబ్ బాషా మన కడపజిల్లా పోరుమామిళ్ళ తైక్వాండో క్లబ్ నుంచి ఈ ఘనత సాధించినందుకు కడప జిల్లా తైక్వాండో సెక్రటరీ నాయబ్ రసూల్ , మరియు పోరుమామిళ్ల సీనియర్ ప్లేయర్స్ అభినందించారు.


## 21న ఆదరణ 3 పథకం అవగాహన కార్యక్రమం

### పెండ్లిమర్రి ఎంపిడిఓ జగన్మోహన్ రెడ్డి



మండలంలోని బీసీ కులాలకు చెందిన కుల వృత్తులు చేతివృత్తులకు చెందిన కుల సంఘ నాయకులకు ఆధునిక పనిముట్ల కొర కు ఈనెల 21వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మండల పరిషత్ సభా భవనము నందు జరుగు అవగాహన కార్యక్రమంలో పాల్గొన వలసినదిగా మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. అలాగే సంఘ నాయకులు తమ తమ పరిధిలోని కులవృత్తుల, చేతి వృత్తుల వారికి ఈ ఆదరణ బి3, పథకం గురించి తెలియజేసి వారిని కూడా సమావేశంలో పాల్గొనే విధంగా చూడాలని ఆయన కోరారు. రజక, నాయిబ్రాహ్మణ, వడ్డెర, చేనేత, కుమ్మరి, వడ్రంగి, వాల్మీకి, కృష్ణ బలిజ,, బోయ స్వర్ణకా రులు, మత్స్యకార, పూసల, సగర, ఉప్పర, కరెంటు పని చేయువారు, ప్లంబింగ్ పనిచేయు మొదలగువారు సమావేశంలో హాజరుకావాలని కోరడమైనది.

## ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ తీర్మానం పట్ల అభినందనలు



కలసపాడు మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ పై అధ్యయనానికి నియమించిన ఏక సభ్య కమిషన్ నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయమని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కమిటీ సభ్యులు ఓబుళాపురం శోభన్ కుమార్ పేర్కొన్నారు. క్యాబినెట్ తీర్మానంలో మాల, మాదిగ మంత్రులు, ఎమ్మెల్యేలు ఏకాభిప్రాయం తో అంగీకరించడం శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 59 ఎస్సీ ఉపకులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం రిజర్వేషన్ ను న్యాయబద్ధంగా కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎస్సీ - రెల్లి ఉప కులాల ప్రజలకు 1శాతం, గ్రూప్ మాదిగ, ఉప కులాలకు 6.5 శాతం, గ్రూప్ మాల, ఉపకులాలకు 7.5 శాతం గా పంచడం జరిగిందన్నారు. ఈ విధానం అంబేద్కర్ స్ఫూర్తి కి నిదర్శనం అని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని విద్యా, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో అమలు చేయడం హర్షనీయమన్నారు. వర్గీకరణ అమలు అయ్యేంతవరకు అన్ని విభాగాల్లో ఉద్యోగ నియమకాలు నిలుపుదల చేయాలని సూచించారు. అలాగే వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు వెంటనే నిలువుదల చేయాలని కోరారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేసి, జాతీయ ఎస్సీ కమిషన్ అనుమతికి పంపాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ళ నుండి సుదీర్ఘ పోరాటం చేసి మాదిగ, ఉపాకులాల ప్రజలను తీరాలకు చేర్చిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు యావత్ మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కార్మికులను తొలగించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప జిజిహెచ్ రిమ్స్ నందు పనిచేస్తున్న కార్మికులను అకారణంగా తొలగించిన యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ , నగర అధ్యక్ష కార్యదర్శులు సుబ్బయ్య చంద్రారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.ముఖ్యంగా జీవో నెంబర్ 549 ప్రకారం 16,000 వేతనం ఇవ్వాలని జిల్లా అధికారులకు ,డిప్యూటీ కలెక్టర్ గారికి , జి జి హెచ్ వారికి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అడిగితే ,తీసేయడం, తొలగించడం దాడి చేస్తామని బెదిరించడం దుర్మార్గమని తెలిపారు .ప్రభుత్వ నామ్స్ ప్రకారం వేతనాలు అడిగితే తొలగించడం సరైంది కాదన్నారు. దీనికి అనేక కారణాలు చెప్పడం దారుణమని తెలిపారు. కార్మికులను వ్యంగంగా మాట్లాడిన ఇబ్బంది పెట్టిన, ఏం చేసినా వారిని రక్షించడమే పనిగా యాజమాన్యం ఉన్నదని తెలిపారు. ఇప్పటికైనా పిఎఫ్ ఈఎస్ఐ కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తొలగించిన కార్మికులను వెంటనే విదుల్లోకి తీసుకోవాలని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి ,మంత్రి గారికి, ప్రిన్సిపల్ సెక్రెటరీకి, డిప్యూటీ కలెక్టర్‌కి తీసుకెళ్తామని తెలిపారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు.

## ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





బద్వేల్‌టౌన్ మేజర్ న్యూస్ స్థానిక బద్వేల్ పట్టణంలో గురువారం రోజు జిల్లా పరిషత్ బాలుర ఉన్నతశాల ముందు చల్లని మంచినీరు, మజ్జిగ, సంగటి వితరణ కార్యక్రమాన్ని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు వారి ఆధ్వర్యంలో సేవలు చేయుటకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్య క్రమానికి హాజరైన ముఖ్య అతిథులు బద్వేల్ మున్సిపల్ కమిషనర్ శ్రీ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి, బద్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం నాగభూషణం, బద్వేల్‌టౌన్ అర్బన్ ఇన్స్పెక్టర్ ఎం రాజగోపాల్, జడ్పీ హైస్కూల్ బాయ్స్ ప్రధానోపాధ్యాయులు గ్రాజులపల్లి వెంకటసుబ్బారెడ్డి, ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షుడు లాయం యోగయ్య, ప్రధాన కార్యదర్శి గంగసాని సాంబశివారెడ్డి, బయనపల్లె మహాలక్ష్మి టెంపుల్ నిర్మాణకర్త మరియు ఆకాంక్ష సేవా సంస్థ అధ్యక్షులు ఎర్రుమల్లికార్జున్ రెడ్డి, ఫ్రెండ్స్ సేవా సంఘం కోశాధికారి సాధన శ్రీనివాసులు సేవా సంఘం నాయకులు గంటా రాజశేఖర్, పఠాన్ ఆయుబ్ ఖాన్, షేక్‌అబ్దుల్ సత్తార్ ,ఊరుబిండి జయరామిరెడ్డి, అంబవరం జయరామిరెడ్డి, బింగిమల్ల సుబ్రహ్మణ్యం, కొలవలి శ్రీనివాసరావు పి. ఆదినారాయణ, వూట్ల రామ మోహన్, అల్తాఫ్ హుస్సేన్, మానం నరసింహులు, కాళహస్తి రమణారెడ్డి, పిల్లి భాస్కర్, వేల్పుల నరసింహులు, బండి మునీంద్ర, నడిగడ్డ మురళి, మోడెం బాలయ్య, ఓలేటి శంకరయ్య, టంగుటూరు సుబ్బారావు, పత్తి కృష్ణయ్య మల్లెముల సుబ్బారావు, కే రమేష్, పాల్గొని కార్యక్రమంలో తమ వంతు సేవలు అందించారు.

## పోషన్ భీబిబిపఢై భీ పథకంపై అవగాహన కార్యక్రమం




పెండ్లిమర్రి మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వ పథకమైన పోషణ్ భీ బి పఢై భీ పై (బాల్య సంరక్షణ, విద్య కోసం అమలు చేసే పథకం) గురువారం జరిగిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో (చింతకొమ్మదిన్నె ప్రాజెక్టు పెండ్లిమర్రి మండలం, నంది మండలం హై స్కూల్ నందు అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి రోజు శిక్షణ లో ఆదర్శిలా నవ చేతన గురించి చెప్పడం జరిగింది.ఇది ముఖ్యంగా ఆరు సంవత్సరాల పిల్లలకి వారి అభివృద్ధి పైన అంగన్వాడీ లకు శిక్షణ కల్పించడం, నవ చేతన, అనగా కీలకమైన ప్రారంభ సంవత్సరాలలో పిల్లల ఎదుగుదల, అభివృద్ధికి తోడ్పడేందుకు,పర్యవేక్షించడానికి ఉల్లాసభరితమైన ఉద్దీపన కార్యక్రమాలు జరుగుతున్నాయా లేదా గమనిస్తున్నారా లేదా అనేది మొదటిరోజు కార్యక్రమం. ఇక రెండవ రోజు కార్యక్రమంలో, పిల్లలలో (గ్రోత్ మానిటరింగ్) అభివృద్ధి, ఎదుగుదల పోషణ, లోప పోషణ గురించి వివరిస్తారు. ఇక మూడవ రోజు కార్యక్రమంలో దివ్యాంగులైన పిల్లల్ని గుర్తించడం ఎలా, ఏ విధంగా వారిని మనం గమనించాలి, వారి పెరుగుదల ఎలా ఉంటుంది, మానసిక స్థితి లేని పిల్లల దగ్గర మనం ఎలా మసలుకోవాలి, వారిని ఏ విధంగా మార్చ గలగాలి అనే అంశాలపై శిక్షణ కార్యక్రమం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి మండల సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు..



## ఆర్‌డివో దృష్టికి రెవెన్యూ సమస్యలు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గ పరిధిలో నెలకొన్న రెవిన్యూ సమస్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి లు ఆర్డిఓ చిన్నయ్య దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో గురువారం వారు చెన్నయ్యను కలుసుకొని రెవెన్యూ అంశాలను ప్రస్తావించారు. సందర్భంగా ఆర్డీవో చిన్నయ్యను వారు సత్కరించారు. రెవెన్యూ సమస్యల పట్ల తాను ప్రత్యేక చొరవ చూపిస్తానని, వాటిని పరిష్కరించేందుకు కూడా కృషి చేస్తానని ఆర్డిఓ హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు.

## ప్రైవేట్ డిగ్రీ, మేనేజ్మెంట్ కళాశాలల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఈరోజు కడప నగరంలో ముద్దనూరు వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి.శ్రీనివాసులుని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్, పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న, విలేకరులు రాము, నరసింహులు ఈ సందర్భంగా డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ముద్ద నూరు వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి.శ్రీనివాసులు గారు విద్యార్థి ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించి అనేక విద్యారంగ సమస్యల పరిష్కారంలో జి శ్రీనివాసులు గారు పాత్ర కీలకమైంది అన్నారు 2006 నుండి 2013 వరకు సంక్షేమ విద్యార్థుల కాస్మోటిక్ మిస్ చార్జీల బిల్లుల పెంపులో, జిల్లాలో ఎంసెట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు, ప్రభుత్వ విద్యాలయాల మౌలిక సౌకర్యాల కోసం, గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పనకై అనేక దఫాలుగా సైకిల్ యాత్రలు, జీపు జాతాలు, ఆమరణ నిరాహార దీక్షలు ఇలా అనేక ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారు స్వయంకృషితో ఎదిగిన జి శ్రీనివాసులు గారికి యోగి వేమన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ముద్ద నూరు వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి.శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 31వ తేదీ లోపల ఈకేవైసీ నమోదు చేసుకోవాలి

### తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలంలోని రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని గురువారం పోరుమామిళ్ల మండల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డీవో ఆదేశానుసారం డివిజన్ పరిధిలోని రేషన్ కార్డ్ దారులకు తెలపడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డ్ కలిగివున్న ప్రతి ఒక్కరూ ఈనెల 31వ తేదీ లోపల ఈ కేవైసీ అందుబాటులో ఉన్న రేషన్‌షాప్ డీలర్ వద్ద ఉచితంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.


# మిషన్ రాయలసీమను అమలు చేయాలి

## ఎన్.డి. విజయ జ్యోతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి తాగునీరు, సాగునీరు, విద్య, ఆరోగ్య రంగాలు, ఉపాధి, వ్యవసాయం, పండ్ల తోటల సాగు వంటి కీలక రంగాలకు తక్షణ ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. రాయలసీమను విత్తన రాజధానిగా ప్రకటించి, కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కియా, ఇసుజు వంటి ప్రధాన కంపెనీలను ఆకర్షించి రాయల సీమను ఆటోమొబైల్ హబ్‌గా మార్చాలని సూచించారు. రాయల సీమ పారిశ్రామిక అభివృద్ధికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను రాయలసీమ ప్రధాన నగరాలకు అనుసంధానం చేయడం ద్వారా పారిశ్రామిక క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని విజయ జ్యోతి పేర్కొన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 'మిషన్ రాయల సీమ'ను అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి తక్షణ చర్యలు తీసుకుని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్చాలని ఆమె విజ్ఞప్తి చేశారు.


# ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపించాలని ఆర్‌డిఓకు వినతి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గ, మున్సిపాలిటీ ప్రజలకు అలాగే మండల ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని ఇంటి వద్దకే అందించాలని ఆర్డీవో చెన్నయ్యను కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు అనిల్‌కుమార్ రెడ్డి కోరారు. గురువారం ఉదయం ఆర్టీవో కార్యాల యంలో వారు ఆర్డిఓను కలిసి ప్రజా సమస్యలను గురించి వినతి పత్రాన్ని అందించారు. వివిధ రకాల సమస్యల గురించి చర్చించారు ముఖ్యంగా ప్రజలకు అందించే రేషన్ బియ్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఇంటి వద్దకు అందిస్తున్నారని పులివెందుల నియోజకవర్గంలో మాత్రమే అలా చేయడం లేదని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే డీకేటి పట్టాలకు సంబంధించి ధనికులు పేదలను బినామీలుగా పెట్టుకుని ప్రభుత్వ భూములను సొంతం చేసుకుంటున్నారని వాటినీ పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పేదలకు అందివ్వాలని కోరారు పులివెందుల మున్సిపాలిటీలో చాలాచోట్ల ప్రభుత్వ స్థలాలను ఆక్రమించారని వాటిపైన తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు .వారు తెలిపిన సమస్యలపై ఆర్డిఓ చెన్నయ్య స్పందించి తనే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో పులివెందుల నియోజకవర్గ బీసీ నాయకులు నాగరాజు తధీతరులు పాల్గొన్నరు

# విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగభద్రత కల్పించాలని నిరసన ధర్నా






కడప సిటీ మేజర్ న్యూస్ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కడప ఎస్ఈ కార్యాలయం వద్ద విద్యుత్ మీటర్ రీడర్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థనే నమ్ముకొని 10 ,15 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి మీటర్ లీడర్స్ విద్యుత్ రంగంలో సంస్కరణల పేరిట ప్రధాని మోదీ కార్పొరేటర్లకు అప్పగించేందుకు విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చి స్మార్ట్ మీటర్ల పుణ్యమా అని ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాల ఫలితంగా విద్యుత్ మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ సౌకర్యం కల్పించాలని 2024 ఫిబ్రవరి 20న అడిషనల్ సెక్రెటరీ గారు 3 డిస్కం సీఎండీలు సమక్షంలో హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నూతన సబ్ స్టేషన్లలో, ఖాళీలు ఉన్న సబ్ స్టేషన్లలో మీటర్ రీడర్స్ ఐటిఐ అర్హత ఉన్న వారిని షిఫ్ట్ ఆపరేటర్ గాను, అలాగే వాచ్ అండ్ వార్డ్ గా నియమించాలన్నారు. నూతనంగా ఏర్పడినటువంటి సర్కిల్ ఆఫీసుల్లో అర్హతను బట్టి కంప్యూటర్ ఆపరేటర్స్ గాను, అటెండర్స్ గాను, వాచ్మెన్ గాను నియమించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు ప్రతి డివిజన్ మరియు సబ్ డివిజన్ పరిధిలో బ్రేక్ డౌన్ గ్యాంగ్ (3ం1 ముగ్గురు ఐటిఐం1 ఆన్ స్కిల్డ్ వర్కర్) నియమించటం వలన ట్రీ కటింగ్, మెయింటెనెన్స్, నిరంతర విద్యుత్ సప్లై కి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు ఉపయోగపడే విధంగా మీటర్ రీడర్స్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. 12 రోజులు రీడింగ్ అనంతరం మీటర్ రీడర్లును డిలిస్టులకు, మీటర్లు మార్చడంలో ఉపయోగించుకోవాలని ఎం.ఆర్.టి లో స్కిల్డ్ అండ్ అన్ స్కిల్డ్ వర్కర్ గా నియమించాలన్నారు. ధర్నా అనంతరం ఎస్ఈ రమణ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, నగర అధ్యక్షులు పి. సుబ్బరాయుడు,కాంట్రాక్టు వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ బాబు, మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు గపార్ భాష, ఆర్.కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటరమణ,లక్ష్మినారాయణ, వెంకటన్నాయణ, జోసఫ్ ఓబులేసు ,కోశాదికారి సి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్థి పన్ను బకాయిలను వెంటనే చెల్లించండి

## మున్సిపల్ కమిషనర్



కమలాపురం నగర పంచాయితీ పరిధిలోని పట్టణ ప్రజలు తమ ఆస్థి పన్ను బకాయిలను ఈ నెల 31 తేదీ లోపల చెల్లించవలెనని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 31వ తేది లోపల చెల్లించాలి. అలా చెల్లించనీ యెడల పెనాల్టీ రూపంలో ఏప్రిల్ నెల నుండి చెల్లించాలని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పన్ను వసూలు కార్యక్రమంలో ఉన్నారని మున్సిపల్ కార్యాలయం నందు, ప్రతి సచివాలయం నందు ఆస్థి పన్ను వసూళ్లు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఉన్నామని పట్టణ ప్రజలు ఈ సదుపాయాలను వినియోగించుకొని తమ ఆస్థి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించగలరని ఆయన తెలిపారు.

# అగ్నివీర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ ఆర్మీ డైరెక్టర్ రిక్రూట్మెంట్ గుంటూరు వారి ఆధ్వర్యంలో అగ్నిపథ్ స్కీం కింద అగ్ని వీర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టెప్స్ సీఈవో సాయి గ్రేస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అగ్నివీర్ లోని వివిధ కేటగిరీలైన - అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/ స్టోర్ కీపర్, అగ్నివీర్ టెక్నికల్, ట్రేడ్స్ మెన్" నందు నియామకాల కోసం ఆన్లైన్ %www.joinindianarmy.nic.in% ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం మొట్ట మొదటిసారిగా ఆన్లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ను తెలుగు నందు నిర్వహిస్తున్నారన్నారు. ఎన్ సీసీ - ఏ, బీ, సీ సర్టిఫికేట్ గల అభ్యర్థులకు ప్రతిభావంతులైన క్రీడాకారులకు, అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీ అభ్యర్థులకు ఐ.టి.ఐ. డిప్లొమా వారికి అదనపు మార్కులు జతచేస్తారని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు 10.04.2025వ తేదీ లోగా పైన తెలిపిన వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# "రంజాన్ తోఫా" పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం బద్వేలు పట్టణంలోని మాస్క్ కమిటీ అధ్యక్షులు షేక్ అల్లాబకష్ ఆధ్వర్యంలో దాదాపు 500 మంది పేద ముస్లిం సోదరులకు రంజాన్ పండగ సందర్భంగా "రంజాన్ తోఫా" ను ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. బియ్యం, నిత్యవసర సరుకుల ను ఉచితంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణానికి చెందిన అల్లా బకష్ గత ఐదు సంవత్సరంల నుండి నియోజకవర్గంలోని బద్వేల్, పోరుమామిళ్ల, నరసాపురంలలో రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఇవ్వడం ఆయన సహృదయానికి కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని ఆయన అన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ కమిటీ అధ్యక్షులు అల్లా బకష్, షేక్ మహబూబ్ బాషా, మాస్ కమిటీ సెక్రటరీ సరిటాల మౌలాలి, బద్వేల్ మైనారిటీ అధ్యక్షుడు షఫీ, ఏవన్ సప్లయర్స్ కరీముల్లా, ఇంతియాజ్, బావాజీ, షరీఫ్ ఉమా ట్రావెల్స్, పోరుమామిళ్ల మండల కన్వీనర్ సి. భాష, ఎంపీటీసీలు ఇషాక్, ముర్తుజ, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ (మనీ) వార్డు మెంబర్,హుస్సేన్ పీరా, భాష, సయ్యద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కియా సిరోస్ నూతన మోడల్ కార్‌ను ప్రారంభించిన చాపాటి నారాయణరెడ్డి




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కడప హౌశిక్ కియా షోరూం వారు కియా సిరోస్ నూతన మోడల్ కారు వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు చాపాటి సాయి నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కియా కంపెనీ వారు సరికొత్త మోడల్‌కార్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాష, గణేష్, కియా సేల్స్ మేనేజర్ విజయ్, నవీన్, హరి, రాజా పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణములో అక్కడక్కడ నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రాముడు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు ఆమేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం కమిషనర్ ను కలుసుకుని నీటి సమస్యను వివరించారు. వేసవి కావడంతో పట్టణ పరిధిలోని కొన్ని ప్రాంతాలలో మంచినీటి సమస్య విలయతాండవం చేస్తుందని కమిషనర్ కు వారు వివరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణ పరిధిలో కొన్ని ప్రాంతాలలో జాగారం చేస్తే కానీ బిందెడు నీళ్లు దొరకడం కష్టంగా ఉందన్నారు. ముఖ్యంగా పేదలు నివాసముంటున్న ప్రాంతాలలో తాగునీటి సమస్య గురించి పట్టించుకోలేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. 2004 లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పులివెందుల పట్టణ ప్రజలకు 24 గంటలు తాగునీరు అందించాలని సంకల్పించారన్నారు. ఈ క్రమంలోఅప్పట్లో సింహాద్రిపురం మండలం నక్కలపల్లి వద్ద సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటుచేసి అక్కడి నుంచి స్థానిక ధ్యాన్ చంద్ క్రీడామైదానంలో క్లోరినేషన్ ట్యాంకు ఏర్పాటు చేయించారన్నారు. క్లోరినేషన్ ట్యాంక్ నుంచి పట్టణ పరిధిలో మూడు ప్రాంతాలలో ఉపరితల జలాశయాలను ఏర్పాటు చేశారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు ఫలించడంతో పట్టణ ప్రజలు కూడా అప్పట్లో హర్షం వ్యక్తం చేశారన్నారు. ఇటీవల కాలంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద వివిధ సాంకేతిక కారణాలు లోపించడంతో తాగునీటికి అంతరాయం ఏర్పడినట్లు అధికారులు వెల్లడించారన్నారు. కానీ ప్రస్తుత సమయంలో పలు ప్రాంతాలలో తాగునీటి సమస్య ఉందని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తాము కమిషనర్ ను కోరమన్నారు. కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు.

## నాలుగు రోజులు నిలిచిపోనున్న బ్యాంక్ సేవలు

### బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు మద్దతు ప్రకటించిన కార్మిక సంఘాలు




కడప సిటీ మేజర్ న్యూస్ ఈనెల 22 (నాలుగో శనివారం) 23 (ఆదివారం) 24, 25 బ్యాంకుల సమ్మెతో బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు విఫలమవడంతో బ్యాంక్ యూనియన్లు సమ్మెకు పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులతో పాటు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 (సోమ, మంగళవారం) బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. సేవలు నిలిచిపోవడంతో ప్రజలపైన ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతారని బ్యాంక్ ఉన్నత అధికారులు అంటున్నారు బ్యాంకు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు కార్మిక సంఘాలు సంపూర్ణంగా సంఘీభావం మద్దతు ప్రకటించాయి.

## గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలపై సహకారం

### మండల అధ్యక్షులు యల్లారెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు గుండ్లదుర్తి,యల్లారెడ్డి అన్నారు గురువారం తాహశీల్దార్ కార్యాలయంలో రాజుపాళెం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆ సంఘం మండల అధ్యక్షునిగా గుండ్ల దుర్తి యల్లారెడ్డి కార్యదర్శి మెటకట్ల జయన్న కోశాధికారిగా కె.వి. క్రిష్ణమూర్తిని ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడు యల్లారెడ్డిని రెవిన్యూ సిబ్బం ది అభినందించారుఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి హుస్సేన్ రెడ్డి పాల్గొన్నారు

## కోట్లు మింగిన తిమింగలాలపై చర్యలు తీసుకోండి : బిజెపి

వేంపల్లె మేజర్ న్యూస్ :జిల్లాలోనే మేజర్ పంచాయతీ అయినా వేంపల్లి గ్రామపంచాయతీలో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని మింగిన తిమింగలాలపై చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కోరారు ఈ మేరకు 2019 నుండి 2022 వరకు పంచాయతీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరుతూ ఈనెల10వ తారీఖున జిల్లా పంచాయతీ అధికారి వారికి వినతి పత్రం ఇవ్వగా ఆమె డిఎల్‌పిఓ ఏ ఎస్ రమాదేవి, పులిరాంసింగ్ లతో కూడిన విచారణ కమిటీ వేంపల్లి పంచాయతీలో విచారణకు వచ్చారని తెలిపారు. ఆమెను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2019 నుంచి 2022 ఇటీవల ఇక్కడ పనిచేసిన ఈవో భూమిరెడ్డి మల్లికార్జున రెడ్డి , జూనియర్ అసిస్టెంట్ జంగిటి హరి కృష్ణ తమకు ఇష్టం వచ్చిన సిబ్బందిని నియమించుకొని దొంగ పుస్తకాలు ముద్రించి ప్రజల వద్ద ఇష్టానుసారంగా పన్నులు వసూలు చేసి దిగమింగారని చెప్పారు. ఇంటి పేరు మార్పు కొరకు ఒక ధర, ప్లాన్ అప్రూవల్సుకు ఒక ధర, మంచినీటి కుళాయి కనెక్షన్ కు ఒక ధర కేటాయించి తమకు ఇష్టం వచ్చినట్లు ప్రజల నుంచి డబ్బు వసూలు చేసి ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా జేబులు నింపుకున్నారని అన్నారు. మూడేళ్లలో జరిగిన అవినీతిపై రసీదు పుస్తకాలలోని ఎమ్మార్ నెంబర్ల వారీగా చూసి నిగ్గు తేల్చిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే కొన్ని రశీదులు తీసుకుని డబ్బులు కట్టారా పంచాయతీ కి అని ప్రజలను విచారణ చేయాలని చెప్పారు. 20నెలలుగా ఎలాంటి విధులు నిర్వహించని జూనియర్ అసిస్టెంట్ ఈఓ సస్పెండ్ అయిన వెంటనే కార్యాలయంలో ఉన్న రికార్డులను తన అధీనంలోకి తీసుకోవడంలా ఉన్న శ్రద్ధ ఉద్యోగ నిర్వహణపై ఎందుకు లేదని అన్నారు. రికార్డులు జమ్మలమడుగులో ఉన్నందున ఇక్కడికి వచ్చిన వెంటనే క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను బయటకు తీసి డిపిఓకి నివేదిక సమర్పిస్తామని విచారణ అధికారులు చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు సింగారెడ్డి రామ మునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర పాల్గొన్నారు

## గేట్ పరీక్షల్లో రాణించిన ఆర్జీయూకేటీ విద్యార్థులు



వేంపల్లె, మేజర్ న్యూస్: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు గేట్ 2025 పరీక్షల్లో అద్భుత ప్రతిభను కనపరిచి ర్యాంకులు సాధించినట్లు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ లు పేర్కొన్నారు. గురువారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో గెట్ 2025 పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లో ల్లోని దాదాపు 400 మంది విద్యార్థులు ఐఐటిరోకి నిర్వహించిన గెట్ పరీక్షల్లో అద్భుత ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. వారిలో 30 మంది పైగా విద్యార్థులు 1000 లోపు ర్యాంకులు సాధించడం విశేషం అన్నారు. నూజివీడు క్యాంపస్ కు చెందిన ఆశోక్ అమ్మిరెడ్డి కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో అఖిల భారత స్థాయిలో 12వ ర్యాంకు సాధించి విశ్వవిద్యాలయానికి గొప్ప పేరు ప్రతిష్ట తీసుకొని వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా క్యాంపస్ ల్లో విద్యార్థులకు సందేహ నివృత్తి తరగతులు, గెట్ ఆన్ లైన్ ప్రాక్టీస్ టెస్ట్ సిరీస్, గెట్ సిలబస్ కు సంబంధించి నాన్ టెక్నికల్ సబెక్టు వీడియోలు ఎంతో ఉపయోగ పడినట్లు చెప్పారు. విద్యార్థులకు ఇలాంటి వాటి ద్వారా మరింత ప్రాక్టికల్స్ అవగాహన కల్గించడంతో పాటు వారి ప్రగతికి ఎంతో ఉపయోగపడినట్లు వివరించారు. అనంతరం ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మరింత మంది విద్యార్థులకు గెట్ లో అర్హత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆర్కేవ్యాలీలో సిఎస్ఈ, ఈసిఈ, ఈఈఈ, కెమికల్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో 101, 65, 9,4,2 ర్యాంకులు సాధించారని చెప్పారు. సిఎస్ఈ విభాగంలో ఆల్ ఓవర్ ఇండియాలో 1.25 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా ఆర్కేవ్యాలీకి క్యాంపస్ కు చెందిన 101 మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఈ సంధర్భంగా ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ విజయ్ కుమార్, రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్, డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, డీన్ అకడమిక్స్ రమేష్ కైలాస్, ఆయా విభాగాల హెచ్ఓడిలు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## పరిశోధకులకు విస్తృత అవకాశాలు

### ఆచార్య ఎ.ఎస్. రాఘవేంద్ర



వైవియు. పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ యువ పరిశోధకులు బలమైన కాంక్షతో పరిశోధన లక్ష్యంగా ముందుకు రావాలని శాస్త్ర పరిశోధనలో విస్తృత అవకాశాలు ఉన్నాయని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఎఫ్ ఎన్ ఏ ఫెలో ఆఫ్ నేషనల్ అకాడమీ ఆచార్య ఎ.ఎస్. రాఘువేంద్ర స్పష్టం చేశారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (బెంగళూరు), ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ (న్యూఢిల్లీ), నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ప్రయాగ్‌రాజ్) ఆధ్వర్యంలో "జీవశాస్త్రంలో కమ్యూనికేషన్ వ్యవస్థలు" అనే అంశంపై లెక్చర్, వర్క్‌షాప్ విశ్వవిద్యాలయ లోని తాళ్లపాక అన్నమాచార్య సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఆచార్య ఎ.ఎస్. రాఘవేంద్ర మాట్లాడుతూ సైంటిఫిక్ లెక్చర్స్ పైన విద్యార్థులు స్కాలర్లు దృష్టి సారిస్తే సైన్స్ అకాడమీలు సహకారం అందిస్తాయన్నారు. 10 శాతం వరకు పరిశోధనల వైపు యువత రావడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రారంభ సభకు విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కమ్యూనికేషన్ వలన జీవులు జీవిత నైపుణ్యాలను నేర్చుకోవడంలో సహాయపడుతుంది. వివిధ జాతుల మధ్య కమ్యూనికేషన్ పర్యావరణ సమతుల్యతను నిర్వహించడంలో సహాయపడుతుందన్నారు. కమ్యూనికేషన్ సహజీవన సంబంధాలను సులభతరం చేస్తుందని తెలిపారు. అతిథి కుల సచివులు ఆచార్య పి. పద్మ మాట్లాడుతూ స్పెసిలైజేషన్లు ఉన్నత స్థాయిలో అధ్యయనం, పరిశోధనలను పెంపొందించడానికి ఉపయోగపడతాయన్నారు. జాతీయ విద్యా విధానం 2020 కూడా ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహిస్తుం దని తెలిపారు. వ్యాధుల నిర్ధారణ, చికిత్స, ఔషధం అభివృద్ధిలో వ్యవసాయం, పర్యావరణ స్థిరత్వం అంశాలలో సహాయపడుతుందన్నారు.కోఆర్డినేటర్ డాక్టర్ వి.రామకృష్ణ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంతో పాటు విశ్వవిద్యాలయము పరిశోధనలపరంగా, విద్యార్థులను పరిశోధకులను ఆ దిశగా పయనింపజేసేలా ముందుకు వెళ్తోందని వివరించారు. అకాడమీలు వై వి యూ కు శాస్త్రీయ ఉపన్యాసాలు ఇవ్వడం ఇది ఐదో సారి అన్నారు. అందుకు ఆ సంస్థలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆచార్య ఏఎస్ రాఘవేంద్ర ప్లాంట్ అడాప్షన్ టు ఎన్విరాన్మెంటల్ స్ట్రెస్ పై సైంటిఫిక్ ఉపన్యాసం ఇచ్చారు. మొక్క వివిధ వాతావరణాలకు మరియు రక్షణ కోసం వేటాడే జంతువులకు ఎలా స్పందిస్తుందో మొక్కలోని కమ్యూనికేషన్ వ్యవస్థల గురించి వివరించారు. కన్వీనర్ ప్రొ.ఎస్.రాజగోపాల్ ఎవల్యూషన్ ఆఫ్ క్లోరోప్లాస్ట్ అనే అంశంపై , ఆచార్య ఎస్ నరేష్ బాబు మైట్రో కాండ్రియా ఇన్ హెల్త్ అండ్ డిసీజ్ అనే అంశంపై మాట్లాడారు. ఆచార్య డాక్టర్ దయానంద్ రోల్ ఆఫ్ ఎస్ ఆర్ ఎన్ ఎ ఇన్ బ్యాక్టీరియల్ కమ్యూనికేషన్ అనే అంశంపై ఉపన్యసించారు. ప్రొఫెసర్ కే రియాజున్నిసా అతిథులను వేదికపైకి ఆహ్వానించగా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాదక్క ముగింపు వచనాలు పలికారు. కార్యక్రమంలో పరిశోధకులు విద్యార్థులు స్కాలర్లు అధ్యాపకులు పాల్గొన్నారు..